క్లుప్తంగా

బీసీల అభివృద్ధికి పోరాటం

నిర్మల్‌టౌన్: బీసీల అభివృద్ధి కోసం నిరంతరం పోరాటం చేస్తామని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం పట్టణంలోని బీసీ సంక్షేమ సంఘ భవనంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు డా.ఉప్పు కృష్ణంరాజు ఆదేశాల మేరకు సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వీరశైవ లింగాయత్ అధ్యక్షుడు పండరినాథ్‌ను బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోకన్వీనర్‌గా నియమించారు. అనంతరం వారిని సన్మానించారు. కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా కోకన్వీనర్లు కత్రోజ్. అశోక్‌చారి, కొట్టురి కిషన్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌డబ్ల్యూహెచ్‌ఆర్‌సీ జిల్లా చైర్మన్‌గా విఠల్


విఠల్ కాంబ్లే

ముథోల్: సోషియల్ జస్టిస్ ఫర్ వరల్డ్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ జిల్లా చైర్మన్‌గా ముథోల్ మండలంలోని బోరిగాం గ్రామానికి చెందిన విఠల్ కాంబ్లేను నియమిస్తూ జాతీయ చైర్మన్ డా.కొప్పుల విజయ్‌కుమార్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా విఠల్ సోమవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. తనపై నమ్మకంతో అవకాశం కల్పించినందుకు రాజ్యాంగ ఫలాలు అందరికీ అందేలా కృషి చేస్తానని కాంబ్లే పేర్కొన్నారు.

దెబ్బతిన్న పంటలు పరిశీలన

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్‌తోపాటు తదితర గ్రామాల్లో వర్షాలకు దెబ్బతిన్న పంటలను సోమవారం బీఆర్‌ఎస్ నాయకులు జాదవ్ సుమన్‌బాయి పరిశీలించారు. వారి వెంట నాయకులు ఉన్నారు.

కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలి

భైంసారూరల్: తెలంగాణ ప్రభుత్వం జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని కాంగ్రెస్, టీజేఎస్ నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం భైంసాలో కార్యదర్శులు కళ్లకు గంతలు కట్టుకుని నిరసన వ్యక్తంచేశారు. సమ్మెకు కాంగ్రెస్ పార్టీ, టీజేఎస్ నాయకులు మద్దతు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు ఆనంద్‌రావు పటేల్, షేక్ అంజద్, టీజేఎస్ నాయకులు వినోద్ తదితరులు ఉన్నారు.

మేరుసంఘం మండల సమావేశం

మామడ: ప్రభుత్వం మేరు కులస్తుల సమస్యలను పరిష్కరించాలని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు పూసపత్రి సత్యనారాయణ అన్నారు. సోమవారం మామడలో మేరుసంఘం మండల సమావేశం నిర్వహించారు. సంఘం మండలాధ్యక్షుడు నరేందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజు, మహేందర్, కిషన్, సదానంద్, నర్సయ్య, గంగారం, లక్ష్మి, విజయ ఉన్నారు.

పారిశుధ్య కార్మికులకు పాదపూజ


పాదాలపై పూలు చల్లుతున్న కృష్ణంరాజు

నిర్మల్‌టౌన్: కార్మిక దినోత్సవం పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని ఈద్‌గాంలో సోమవారం గల్లీ యూత్ సభ్యులు నామెడ కృష్ణంరాజు పారిశుధ్య కార్మికులకు పాదపూజ నిర్వహించారు. ఈసందర్భంగా కార్మికుల పాదాలపై పూలు చల్లి, శాలువాతో సత్కరించారు. ఇందులో కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు.

అధ్యాపకుడికి డాక్టరేట్


కలీం

నిర్మల్‌ఖైస్‌గేట్: పట్టణానికి చెందిన ఎండీ కలీం జంతు శాస్త్ర విభాగంలో డాక్టరేట్ పట్టా పొందారు. కుంటాల మండలం లింబా(కె) గ్రామానికి చెందిన ఈయన నిర్మల్‌లో స్థిరపడ్డారు. ప్రస్తుతం స్థానిక వశిష్ట డిగ్రీ కళాశాలలో జంతుశాస్త్ర అధ్యాపకుడిగా పని చేస్తున్నారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ పరిధిలో ఆచార్య జి.మారుతిరాం పర్యవేక్షణలో పీహెచ్‌డీ పూర్తి చేశారు. సైపరెమెత్రిన్ అనే క్రిమిసంహారకమందు తీవ్రతతో లేబియోరోహిత చేపలో కలిగే దుష్ప్రభావంపై వారి పరిశోధన సాగింది. కలీం రాసిన వ్యాసాలు అంతర్జాతీయ జర్నల్స్‌లో చోటు దక్కించుకున్నాయి.

సన్మానం

ఖానాపూర్: పట్టణంలోని వెంకటేశ్వర రైస్‌మిల్ నిర్వాహకుడు కిషన్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అహర్నిశలు కృషి చేస్తున్న వారి సేవలను నాయకులు కొనియాడారు. మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, వైస్ చైర్మన్ ఖలీల్, మున్సిపల్ కాంగ్రెస్ ఫ్లోర్‌లీడర్ చిన్నం సత్యం తదితరులు ఉన్నారు.

లోకేశ్వరం: మండల నాయబ్ తహసీల్దార్ అశోక్‌కు నిర్మల్‌కు బదిలీ కాగా సోమవారం మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో అశోక్‌ను సన్మానించారు. కార్యక్రమంలో రత్నాకర్‌రావు, బాయమొల్ల భోజన్న, అనిల్, బండి ప్రశాంత్, సుధీర్‌రెడ్డి, సాయన్న ఉన్నారు.

నిర్మల్‌లో జెండా ఎగురవేస్తున్న చైర్మన్ ఈశ్వర్



ఖానాపూర్ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జెండావిష్కరణ



ఘనంగా మే డే వేడుకలు

జిల్లావ్యాప్తంగా సోమవారం మే డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఏఐటీయూసీ, సీపీఐ, సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ నాయకులు జెండా ఎగురవేసి అమరవీరులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమరవీరుల పోరాట స్ఫూర్తితో కార్మిక వ్యతిరేక విధానాలు అనుసరిస్తున్న ప్రభుత్వాలపై పోరాడాలన్నారు. నిర్మల్ మున్సిపల్ కార్యాలయం ఎదుట చైర్మన్ ఈశ్వర్, ఖానాపూర్‌లో సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి నంది రామయ్య, భైంసాలో తెలంగాణ ప్రగతిశీల బీడీ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. - సాక్షి నెట్‌వర్క్


భైంసా బీడీ కామ్‌గార్ యూనియన్ ఆధ్వర్యంలో


లక్ష్మణచాందలో జెండా ఆవిష్కరిస్తున్న నాయకులు


నర్సాపూర్(జి)లో పాల్గొన్న ఐఎఫ్‌టీయూ నేతలు


పెంబి మండలం మందపల్లిలో


కడెంలో నినాదాలు చేస్తున్న నాయకులు


కుంటాలలో..

వేసవి శిబిరాలు ప్రారంభం

సోన్: మండలంలోని న్యూవెల్మల్ బొప్పారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిబిరాన్ని జెడ్పీ సీఈవో సుధీర్‌కుమార్ ప్రారంభించారు. వారు మాట్లాడుతూ ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు నిర్వహించే శిబిరంలో క్రీడలు, నృత్యం వంటి కార్యక్రమాలు ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఉషారాణి,ఎంపీవో ఖలీల్, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసమూర్తి, సర్పంచ్ గంగామణి, ఎంపీటీసీ నాగయ్య తదితరులు పాల్గొన్నారు.

లక్ష్మణచాంద: విద్యార్థులు సమయం వృథా చేయకుండా వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీపీ అడ్వాల పద్మ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సమ్మర్ క్యాంపును స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ రాజేశ్వర్, సర్పంచ్ ముత్యంరెడ్డి, మండల కోఆప్షన్ సభ్యుడు సిరాజొద్దీన్, ఎంపీడీవో మోహన్, ఎంపీవో నసీరుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

సారంగాపూర్: మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఎంపీపీ మహి పాల్‌రెడ్డి ప్రారంభించారు. ధని, బీరవెల్లి, స్వర్ణ, కౌట్ల(బి), మలక్‌చించోలి గ్రామాల్లో శిబిరాలను సర్పంచులు ప్రారంభించారు. ఎంపీపీ మాట్లాడుతూ ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థుల కోసం నెలరోజుల పాటు ఉదయం ఏడు గంటల నుంచి పది గంటల వరకు శిక్షణ కొనసాగుతుందన్నారు. మొదటి గంటన్నరలో క్రీడలు, తర్వాత గంటన్నరపాటు చదువులో వెనుకబడిన విద్యార్థులకు తరగతుల నిర్వహణ కొనసాగుతుందన్నారు. సర్పంచ్‌లు మురళీకృష్ణ, సుజాత, లక్ష్మిరమేశ్, ఎంపీటీసీలు పద్మ, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

తానూరు: మండలంలోని భోసి, ఎల్వి జిల్లా పరిషత్ పాఠశాలల్లో సోమవారం వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఎంపీడీవో శ్రీనివాస్ ప్రారంభించారు. పోతారెడ్డి, మాధవ్‌రావ్, గంగాధర్, గణేశ్ ఉన్నారు.

భైంసారూరల్: మండలంలోని వానల్‌పాడ్, తిమ్మాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఎంపీపీ కల్పన ప్రారంభించారు. నెల రోజుల పాటు రోజు ఉదయం ఏడు గంటల నుంచి 10 గంటల వరకు స్పోకెన్ ఇంగ్లిష్, క్రీడాపోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో వానల్‌పాడ్ సర్పంచ్ రాజన్న, తిమ్మాపూర్ సర్పంచ్ లక్ష్మి, ఎంఈఓ సుభాశ్, ఉపాధ్యాయులు, విద్యార్థుల పోషకులు తదితరులు ఉన్నారు.


సోన్ మండలం న్యూవెల్మల్‌లో మాట్లాడుతున్న జెడ్పీ సీఈవో సుధీర్‌కుమార్

కుంటాల: మండలంలోని కల్లూర్ గ్రామంలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంఈవో ముత్యం ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు సమత, కనీష్‌ఫాతిమా, పద్మబాయి, ఆనంద్‌రావుపటేల్, వైస్‌ఎంపీపీ మౌనిక నవీన్, హెచ్‌ఎంలు నర్సయ్య, సతీశ్‌కుమార్, ఎల్లన్న, ఎంపీటీసీలు, సుధాకర్, గిరీశ్‌కుమార్ పాల్గొన్నారు.

నర్సాపూర్(జి): మండలంలోని గొల్లమాడ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ చెన్న మహేశ్, అంజనీతండాలో సర్పంచ్ అంజనాబాయి వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఎంపీడీవో వనజ, ఎంపీఓ శ్రీనివాస్‌గౌడ్, కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

ఖానాపూర్: మండలంలోని బీర్నంది, పాతఎల్లాపూర్ ఉన్నత పాఠశాలల్లో వేసవి శిబిరాలను ఎంపీపీ మోహిద్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీడీవో మల్లేష్, సర్పంచ్‌లు సువర్ణ, స్వప్న, వైస్ ఎంపీపీ వాల్‌సింగ్, బీర్నంది హెచ్‌ఎం సాయికృష్ణ ఉన్నారు.

దిలావర్‌పూర్: మండలంలోని బన్సపల్లి ఉన్నత పాఠశాలలో వేసవి క్రీడా శిక్షణ శిబిరాన్ని పీఏసీఎస్ చైర్మన్ రమణారెడ్డి ప్రారంభించారు. న్యూలోలంలో సర్పంచ్ ఒడ్నం సవిత ప్రారంభించారు. బన్సప్పల్లి సర్పంచ్ పద్మవిక్రమ్, తహసీల్దార్ కరీం, ఎంపీడీవో మోహన్‌రెడ్డి, ఎంపీఓ అజీజ్‌ఖాన్ పాల్గొన్నారు.

ముథోల్: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ఎడ్‌బిడ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. ఎడ్‌బిడ్‌లో విద్యార్థుల కోసం పీఏసీఎస్ మాజీ చైర్మన్ సురేందర్ రెడ్డి అల్పాహారం కోసం రూ.5వేలు అందజేశారు.


పెంబి: మందపల్లిలో వాలీబాల్ పోటీలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రేఖానాయక్

కార్యక్రమంలో సర్పంచ్‌లు రాజేందర్, స్వర్ణలత దత్తాత్రి, ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్, రవిబాబు, ఎంపీవో అమీర్‌ఖాన్ పాల్గొన్నారు.

పెంబి: విద్యార్థులు వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని ఖానాపూర్ ఎమ్మెల్యే రేఖానాయక్ కోరారు. మండలంలోని మందపల్లి ప్రభుత్వ పాఠశాలలో వేసవి శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. అనంతరం గ్రామానికి చెందిన 14 మందికి కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ చేశారు.

లోకేశ్వరం: మండలంలోని మన్మద్, రాజూర, లోకేశ్వరం, పుస్పూర్, కన్కపూర్, పంచగుడి, గడ్‌చాంద గ్రామాల్లోని ఉన్నత పాఠశాలల్లో శిబిరాలను ఎంపీడీవో సల్మాన్‌రాజ్ ప్రారంభించారు. శ్యాంసుందర్, సర్పంచ్ శేఖర్‌రెడ్డి, ఎల్లన్న, వెంకట్‌రావు, ఉన్నారు.

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, దస్తురాబాద్, బుట్టపూర్ గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో వేసవి క్రీడా శిక్షణ శిబిరాలను ఎంపీపీ సింగరి కిషన్ ప్రారంభించారు. మండల ప్రత్యేకాధికారి రాజేశ్వర్‌గౌడ్, వైస్ ఎంపీపీ రాజునాయక్, జెడ్పీటీసీ శారద, సర్పంచ్‌లు రాజమణి, నిరోష, శంకర్, ఎంపీడీవో విజయ్‌భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భైంసాటౌన్: బాసరతోపాటు మండలంలోని ఓని, కిర్గుల్, బిద్రెల్లి గ్రామాల పాఠశాలల్లో వేసవి శిక్షణ శిబిరాలను బాసర సర్పంచ్ లక్ష్మణ్‌రావు, ఎస్సై మహేశ్ ప్రారంభించారు. పీఈటీ లత, వైస్ ఎంపీపీ నర్సింగ్‌రావు, సయ్యద్‌అలీ, రమేశ్, రాము, సాయినాథ్ పటేల్, ఈవో గోవిందరాజు పాల్గొన్నారు.

కడెం: మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల, లింగాపూర్ పాఠశాలలో ఆర్డీవో స్రవంతి వేసవి శిక్షణ శిబిరాలను ప్రారంభించారు. అంబారిపేట్‌లో హెచ్‌ఎం ప్రేమ్‌దాస్ శిబిరం ప్రారంభించారు. కార్యక్రమంలో ఇన్‌చార్జి తహసీల్దార్ చిన్నయ్య, జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, శిబిరాల మండల ఇన్‌చార్జి వెంకటరమణ తదితరులు ఉన్నారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: రైతుల సంక్షేమమే తమ ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలోని గాంధీగంజ్‌లో భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గ ప్రమాణస్వీకారోత్సవం నిర్వహించారు. రైతులకు ఇబ్బందులు లేకుండా వసతులు కల్పిస్తామని ఏఎంసీ నూతన చైర్మన్ రాజేశ్‌బాబు, వైస్ చైర్మన్ సుదర్శన్‌పటేల్ అన్నారు. కుంటాల, లోకేశ్వరం మండలాల రైతుల విన్నపం మేరకు భైంసా మార్కెట్ కమిటీ పరిధిలోకి తీసుకొచ్చేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం మక్కల కొనుగోలు నిర్ణయంపై సీఎం కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ మాజీ చైర్మన్ లోలం శ్యాంసుందర్, బీఆర్‌ఎస్ నాయకులు మురళీగౌడ్, కృష్ణ, రమేశ్ మాశెట్టివార్, ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ప్రమాణస్వీకారం చేసిన భైంసా వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలకవర్గానికి వ్యాపారులు, ప్రజాప్రతినిధులు అభినందనలు తెలిపారు. వ్యాపారవేత్త భోస్లే అఖిలేశ్ పటేల్ పాలకవర్గాన్ని సత్కరించారు.

లోకేశ్వరం: మండల కేంద్రంలోని శివాలయంలో భైంసా మార్కెట్ కమిటీ చైర్మన్ రాజేశ్‌బాబు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భైంసాకు తరలివెళ్లారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ రత్నాకర్ రావు, వైస్‌ఎంపీపీ నారాయణ్‌రెడ్డి భోజన్న, రవీందర్‌రావు, అనిల్, దత్తురాం పటేల్ ఉన్నారు.


ముథోల్‌లో మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి

మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం

ముథోల్: మండల కేంద్రంలో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. క్వింటాలుకు రూ.1962 మద్దతు ధర అందిస్తున్నామని.. సద్వినియోగం చేసుకోవాలని కోరారు. డీసీవో శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ వెంకటేశ్ గౌడ్, రైతుబంధు మండలాధ్యక్షుడు రాంరెడ్డి, ముథోల్ సర్పంచ్ రాజేందర్, అఫ్రోజ్‌ఖాన్, సీఈవో సాయిరెడ్డి తదితరులు ఉన్నారు.

నేడు మాటేగాంలో..

భైంసారూరల్: మండలంలోని మాటేగాం గ్రామంలో మంగళవారం మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే విఠల్‌రెడ్డి ప్రారంభించనున్నట్లు పీఏసీఎస్ చైర్మన్ దేవేందర్‌రెడ్డి తెలిపారు. ప్రజాప్రతినిధులు, నాయకులు హాజరు కావాలని కోరారు.

కార్యవర్గం ఎన్నిక

నిర్మల్‌టౌన్: పట్టణంలోని ఆదర్శనగర్ (ఈద్‌గాం) కాలనీ పద్మశాలి సంఘ కార్యవర్గాన్ని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల అధికారులు చిలుక రమణ, అల్లం అశోక్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో కాలనీ అధ్యక్షుడిగా పెంట శంకర్, ప్రధాన కార్యదర్శిగా గోదస్తు మురళి, కోశాధికారిగా సబ్బని నగేశ్, గౌరవాధ్యక్షులుగా వెంకటపతి రాజు, కార్యనిర్వాహక అధ్యక్షుడిగా గంగాధర్, ఉపాధ్యక్షుడిగా పెంట నర్సయ్య, 14 మంది సభ్యులను ఎన్నుకున్నారు.

కొనసాగుతున్న వీవోఏల సమ్మె

ముథోల్: తమ సమస్యలు పరిష్కరించాలని ముథోల్ మండల పరిషత్ కార్యాలయం ఎదుట చేపట్టిన వీవోఏల సమ్మె సోమవారం నాటికి 13వ రోజుకు చేరింది. వీవోఏలు బస్టాండ్ వద్దకు ర్యాలీగా వెళ్లి మండలాధ్యక్షులు కమిళ రాజు సీఐటీయూ జెండా ఎగురవేశారు. సీఐటీయూ కన్వీనర్ గైని మురళి, వీవోఏల సంఘం మండల కార్యదర్శి కేర్బా, బద్దం శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

ఖానాపూర్: పట్టణంలో వీవోఏలు చేపట్టిన సమ్మె కొనసాగుతోంది. ప్రభుత్వం తమ సమస్యలను పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో వీవోఏలు లావణ్య, గంగాధర్, రవీందర్ తదితరులు ఉన్నారు.

కుంటాల: తమ సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని వీవోఏలు నిరసన తెలుపుతున్నారు. వీవోఏల సంఘం కుంటాల మండల కన్వీనర్ బక్కి మహేశ్ కాశీ విశ్వనాథునికి వినతిపత్రం సమర్పించేందుకు కాశీకి బయలుదేరారు. సమ్మెలో పలువురు వీవోఏలు పాల్గొన్నారు.

‘ఏలేటి’ పర్యటన


వీవోఏలకు మద్దతు తెలుపుతున్న మహేశ్వర్ రెడ్డి

లక్ష్మణచాంద: మండలంలోని చామన్‌పెల్లి గ్రామంలో పలువురు బీజేపీలో చేరగా ఏలేటి మహేశ్వర్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఏనుగు వెంకట్‌రెడ్డి, ఏలేటి శ్రీనివాస్‌రెడ్డి, పాకాల రమేశ్, ఐట్ల రమేశ్, సాయితేజ, వినోద్, మహేశ్, సాయన్న, అంబేద్కర సంఘం నాయకులు బీజేపీలో చేరారు. అనంతరం మండల కేంద్రంలో సెవ్వ భూమన్న అనారోగ్యంతో మృతి చెందగా బాధిత కుటుంబసభ్యులను పరామర్శించారు. అనంతరం లక్ష్మణచాందలో వీవోఏల సమ్మెకు బీజేపీ నాయకులు ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మద్దతు తెలిపారు. వారి వెంట పలువురు నాయకులు పాల్గొన్నారు.

ఆపదలో 100కు డయల్ చేయాలి

నిర్మల్‌టౌన్: ఆపదలో ఆందోళన చెందకుండా 100కు డయల్ చేయాలని షీ టీం ఎస్సై సుమాంజలి పేర్కొన్నారు. సోమవారం నిర్మల్ ఆర్టీసీ బస్టాండ్‌లో షీటీం బందం ఆధ్వర్యంలో పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీసీ కెమెరాలతో లాభాలు, బాల్యవివాహాలు, బాలకార్మిక వ్యవస్థ, కమ్యూనిటీ పోలీసింగ్, మానవ అక్రమ రవాణా, మద్యపాన నిషేధం, సైబర్ మోసాలు, డ్రగ్స్ నిషేధం వంటి అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.

రైతుబజార్‌లో..

కూరగాయలు	కిలో(రూ.లో)
టమాటా	10
వంకాయ	40
బెండకాయ	40
పచ్చిమిర్చి	50
కాకరకాయ	50
బీరకాయ	60
క్యారెట్	100
గోరుచిక్కుడు	60
కొత్తిమీర	120
అల్లం	50
ఎల్లిగడ్డ	60
ఉల్లిగడ్డ	20
ఆలుగడ్డ	20

- నిర్మల్‌టౌన్

సినిమాలు



తిరుమల : ఏజెంట్
నారాయణ: విరూపాక్ష

అకాల వర్షాలతో ఆందోళన వద్దు

- ఎమ్మెల్యే రేఖానాయక్

ఖానాపూర్: అకాల వర్షాలు కురుస్తున్నందున రైతులు ఆందోళన చెందవద్దని.. ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే రేఖానాయక్ అన్నారు. సోమవారం పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ రాంబాబుతో కలిసి ప్రారంభించారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకొని మద్దతు ధర పొందాలని రైతులకు సూచించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అంకం రాజేందర్, కలీల్, సత్యనారాయణరెడ్డి, పుప్పాల శంకర్, వెంకాగౌడ్, గొర్రె గంగాధర్, రాజగంగన్న, చరణ్, శ్రీనివాస్, స్వప్న, గజేందర్ తదితరులు ఉన్నారు.


కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

దస్తురాబాద్: మండలంలోని మున్యాల, గొడిసేర్యాల, రేవోజీపేట, చెన్నూర్ గ్రామాల్లో పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే రేఖానాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ సింగరి కిషన్, సర్పంచ్‌లు శంకర్, పోశవ్వ, నిరోష, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు ఐలయ్యయాదవ్, రమేశ్‌రావ్, శ్రీనివాస్, రాజు, గంగన్న, గోపి, సత్యం పాల్గొన్నారు.

నేత్ర చికిత్స కేంద్రం ప్రారంభం

మామడ: మండల కేంద్రంలో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర చికిత్స సేవా కేంద్రం ఏర్పాటుతో పేదలకు ప్రయోజనం కలుగుతుందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు కూచాడి శ్రీహరిరావు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో శ్రీహరిరావ్ తమ తల్లిదండ్రులు కూచాడి సత్యమ్మ–ప్రకాశ్‌రావుల జ్ఞాపకార్థం ఎల్‌వీ ప్రసాద్ నేత్రచికిత్స సేవా కేంద్రాన్ని ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ఈ కేంద్రంతో మారుమూల ప్రాంతాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. వైద్యులు కంటి సమస్యలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎల్‌వీ ప్రసాద్ నేత్ర చికిత్స కేంద్రం ప్రతినిధులు నిరంజన్, సందీప్, రాంకిషన్ రెడ్డి, హరీశ్‌కుమార్, ఎంపీపీ అమృత, మామడ, లక్ష్మణచాంద జెడ్పీటీసీలు సోనియా, రాజేశ్వర్, రాంరెడ్డి, బి.శ్రీనివాస్‌రెడ్డి నిర్మల్ వైద్యులు గోవర్ధన్‌రెడ్డి, అప్పాల చక్రధర్, రమేశ్‌రెడ్డి, ఎస్‌ఐ అశోక్ తదితరులు పాల్గొన్నారు.


మామడలో కేంద్రం ప్రారంభిస్తున్న నాయకులు

వేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు

కడెం: మండలంలోని చిన్నబెల్లాల్ గ్రామంలోని శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయ బ్రహ్మోత్సవాలు వైభవంగా జరిగాయి. సోమవారం స్వామివారి కల్యాణం, జాతర నిర్వహించారు. ఎమ్మెల్యే రేఖానాయక్, బీఆర్‌ఎస్ నాయకుడు భూక్య జాన్సన్ నాయక్ స్వామివారిని దర్శించుకున్నారు. జెడ్పీటీసీ శ్రీనివాస్‌రెడ్డి, సర్పంచ్ శ్రీకాంత్‌యాదవ్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అటెన్షన్ ప్లీజ్..

పగలే వెన్నెల



తానూరు: మండలంలోని భోసి గ్రామంలో బజార్‌లైన్‌కు ఆన్ ఆఫ్ చేసే పరికరాలు లేకపోవడంతో వీధిదీపాలు రోజంతా వెలుగుతున్నాయి. దీంతో విద్యుత్ వృథా కావడంతోపాటు లోఓల్టేజీ సమస్య ఏర్పడుతుంది. అధికారులు బజార్‌లైన్‌కు ఆన్ ఆఫ్ ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.
– ప్రశ్నించాల్సిన అధికారి: ప్రదీప్, విద్యుత్ ఏఈ, ఫోన్: 94408 14880